# ప్రాంగణ ఎంపికలు

**సాగర్‌నగర్, న్యూస్‌టుడే:** రుషికొండ గాయత్రీ విద్యాపరిషత్(జీవీపీ) స్కూల్ ఆఫ్ ఇంజినీరింగ్ విద్యార్థులు ఇటీవల జరిగిన ప్రాంగణ ఎంపికల్లో 26 మంది ఉద్యోగాలు సాధించారని జీవీపీ కార్యదర్శి, కరస్పాండెంట్ ఆచార్య పి.వి.శర్మ పేర్కొన్నారు. విప్రో, టీసీఎస్, ఇన్‌రిథమ్, ఫోలారిస్, మైండ్ ట్రీ తదితర కంపెనీలు ఎంపికలు నిర్వహించాయన్నారు. సుమారు రూ.3.50 లక్షల వార్షిక వేతనంతో విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికయ్యారన్నారు. ఈ క్రమంలో విప్రో, టీసీఎస్ సంస్థలతో ఉద్యోగ నియామక ప్రక్రియలో భాగంగా 2017 వరకు అవగాహన ఒప్పందం (ఎంవోయూ) కుదుర్చుకున్నామని ప్రిన్సిపల్ ఎస్.కె.వి.సూర్యనారాయణరాజు, వైస్ ప్రిన్సిపల్ డి.సరిత తెలిపారు. ఇక్కడ ఇంజినీరింగ్ కళాశాల ప్రారంభించిన తొలిబ్యాచ్‌కు చెందిన 26 మంది విద్యార్థులు ఉద్యోగాలు సాధించినట్లు ప్రాంగణ ఎంపికల నియామకాధికారి ఆచార్య టి.ఎం.ఎన్.వంశీ పేర్కొన్నారు. దీనిలో భాగంగా శనివారం జరిగిన కార్యక్రమంలో విద్యార్థులను వక్తలు అభినందించారు. వ్యాయామ విభాగం సంచాలకులు ఆర్.బి.అనంతరావు తదితరులు పాల్గొన్నారు.